నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం 16-1-2025 పేజీలు 4
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## సంగమేశ్వర జాతరకు పోటెత్తిన జనం

### గుహలో సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు
### - జాతరలో పాల్గొన్న యాత్రికులు - వేలల్లో పాల్గొన్న భక్తజనం



**ఆమదాలవలస రూరల్, జనవరి 15, మేజర్‌న్యూస్**

ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస గ్రామం సమీపంలో శ్రీ సంగమేశ్వర దేవాలయం వద్ద నిర్వహించిన జాతరకు వేలల్లో భక్తులు పాల్గొన్నారు. పండగ సందర్భంగా సంక్రాంతి, కనుమ రెండు రోజులపాటు మంగళ, బుధవారాల్లో నిర్వహించిన ఈ జాతరకు జిల్లా నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి ప్రజానీకం వచ్చి జాతరలో పాల్గొన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి జాతరగా పేరుందిన సంగమేశ్వర కొండపై గుహలో ఉన్న సంగమేశ్వర స్వామిని దర్శించుకుని, కొండ దిగువ భాగంలో నిర్వహించిన జాతరలో చిన్న, పెద్ద అంతా ఆనందంగా గడిపారు. జాతరలో ఏర్పాటుచేసిన జెయింట్ వీల్, వీల్ చైర్, రకరకాల ఆటలను అందరూ ఆడి ఆనందంగా గడిపారు. ప్రతి ఏడాది నిర్వహించే ఈ జాతరకు ఈ ఏడాది కూడా అధిక సంఖ్యలో ప్రజలు రావడంతో జాతర నిర్వహించే ప్రాంతం అంతా యాత్రి కులతో కిక్కిరిసిపోయింది. జాతరలో చిన్నారులు, పెద్దలు పాల్గొని వారికి కావాల్సిన ఆట వస్తువులు, తినుబండా రాలను కొనుగోలు చేశారు. ఈ జాతరకు జిల్లాలో ఉన్న ప్రజానీకం తోపాటు, ఇతర జిల్లాల్లో ఉద్యోగరీత్యా ఉన్న ఉద్యోగులు, వలస కూలీలు, బంధువులు అధిక సంఖ్యలో తరలి రావడంతో జాతర అంత సందడి వాతావరణం నెలకొంది. ఈ జాతరలో ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సత్యనారాయణ, ఎస్సై బాలరాజు మిగతా 2లో

## దారులన్నీ ఉపమాక వైపే!

### నేత్ర పర్వంగా గిరి ప్రదక్షిణ.. -తరలివచ్చిన వేలాది మంది భక్తులు..



**నక్కపల్లి, జనవరి 15, మేజర్‌న్యూస్**

ప్రముఖ పుణ్య క్షేత్రం ఉపమాక వెంకన్న ఆలయం గిరి ప్రదక్షిణ బుధవారం సాయంత్రం వేలాది మంది భక్తులు నడుమ నేత్ర పర్వంగా జరిగింది. ఉదయం స్వామి వారికి అభిషేకం నిత్యం పూజలు అర్చనలు పూర్తి చేసారు. కనుమ సందర్భంగా ధనుర్మాస ఉత్సవాలు ముగింపు అనంతరం ఈ గిరి ప్రదక్షిణ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామిని అమ్మా వారిని పుణ్య కోటి వాహనం పై ఉంచి ఉపమాక గరు డాద్రి పర్వతం చుట్టు ఊరేగించారు. ప్రతి ఏటా కనుమ పండుగనాడు గిరి ప్రదక్షిణ నిర్వహించడం ఆనవాయితీ. గిరి ప్రదక్షిణలో భక్తులు స్వామి వారికి భక్తులు అరటి గెలలు కానుకగా సమర్పించారు. ఊరేగింపు లో వందలాది మంది భక్తులు పాల్గొని గోవింద నామస్మరణతో మారుమ్రో గించారు. శ్రీనివాస భక్తి సమాజం సభ్యులు తోడు పెద్ద సంబరం తో ఘనంగా గిరి ప్రదక్షిణ జరిగింది. ఈ సందర్భంగా ఉపమాక లో పెద్ద తిరునాళ్ళు జరిగింది. చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్, శేష చార్యులు, కృష్ణమాచార్యులు, రాజా గోపాలచార్యులు పాల్గొన్నారు.



## దేవాలయాలను సందర్శించిన ప్రిన్సిపాల్ సెక్రటరీ

**కొత్తూరు, జనవరి 15, మేజర్‌న్యూస్**

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ సత్యన్నారాయణ మండలంలోని దేవాలయాలను బుధవారం సందర్శించారు.గతం లో దేశం నేత విజ్ఞప్తి మేరకు పాలకొండ రోడ్ గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం సిసి రోడ్ నిర్మాణానికి 35 లక్షలు, అదే విధంగా ఇరపాడు గ్రామం మెట్టూరు బిట్ 3 దేవాలయం అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేశారు. దేవాలయాలు పరిస్థితి ఎలా ఉందో తెలుసు కోనేందుకు కమిషనర్ సత్యన్నారాయ ణ మండలంలో దేవాలయాలను సందర్శించారు. స్థానిక రామాలయం సంద ర్శించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు యల్ తులసీ వర ప్రసాదరావు విజ్ఞప్తి మేర కు రామాలాయాన్ని సంద ర్శించారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. దేవాలయం అభివృద్ధి కొరకు చర్యలు తీసు కోవాల ని వర ప్రసాద రావు కోరగా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ప్రిన్సిపాల్ సెక్రటరీ హామీ ఇచ్చారు. ఆయన వెంట యల్ తుల సీ వరప్ర సాదరావు, మాజీ సర్పంచ్ లోతుగెడ్డ తాత బాబు, పడాల వెంకట కృష్ణ, లోతుగెడ్డ ఆనం దరావు, వైశ్యరాజు విశ్వనా థరాజు (చినరాజు) లోతు గెడ్డ ఇందిరారామ్ తదిత రులు పాల్గొన్నారు.





## అవినీతి మత్తులో..
## ఆక్రమణలు.. అక్రమ నిర్మాణాల జోరు

### మేజర్ పంచాయతీ పరిధిలో ఎక్కడ చూసినా అవే..



**నరసన్నపేట, జనవరి 15, మేజర్‌న్యూస్:**

నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో జమ్ము జంక్షన్ నుండి సత్యవరం జంక్షన్ వరకు ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా నిర్మిస్తూ, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేని నిర్మాణాలు అనేక చోట్ల దర్శనమిస్తున్నాయి. చర్యలు చేపట్టవలసిన రెవెన్యూ పంచాయతీ,అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని దానితో గత కొంతకాలంగా పట్టణంలో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు పెరిగాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గ్రామపంచాయతీ అధికారులు , రెవెన్యూ అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యతలు నెట్టివేస్తూ ఆక్రమణదారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అక్రమ మిగతా 2లో

## సింహాచలేశుని మకర వేట లో పాల్గొన్న గంటా



**సింహాచలం, జనవరి 15, మేజర్‌న్యూస్**

సింహాచలం కొండ దిగువున గల పూల తోటలో బుధవారం జరిగిన మకర వేట (గజేంద్ర మోక్షం) ఉత్సవంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఆయనకు ఏఈఓ ఎన్. ఆనంద్ కుమార్ స్వాగతం పలికారు. ప్రధాన అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించగా, వైదికులు మకర వేట ప్రాశస్త్యాన్ని గంటాకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన చిన్నారుల నాట్యాన్ని గంటా ప్రశంసించారు. అనంతరం ఉత్సవ మూర్తులు తీరు వీధి తిరగగా, భక్తులు, గ్రామస్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు కొండపై మెట్ల మార్గంలో శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి ఉత్సవ మూర్తులను వైదిక సంప్రదాయం ప్రకారం తీసుకువచ్చి పూలతోటలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకోవడానికి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు.

**ఊగిపోతున్న స్టేజ్ పై నాట్య ప్రదర్శనా?**

సింహాచలం కొండ దిగువున పూల తోటలో బుధవారం జరిగిన మకర వేట (గజేంద్ర మోక్షం) ఉత్సవంలో స్టేజ్ ఏర్పాట్లపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్సవంలో పాల్గొన్న అనంతరం కార్పొరేటర్ పి.వి.నరసింహంతో కలిసి అక్కడే ఏర్పాటు మిగతా 2లో

## వర్గ రాజకీయాలతో టీడీపీ కకావికలం..!

### ఆర్నెల్ల పాలనలో అధికార పార్టీలో ఆరు గ్రూపులు
### -గ్రూపు రాజకీయాలతో ఆగిన ఉపాధి పనులు
### -మరికొన్ని పంచాయితీల్లో ఆపేస్తామని సంకేతాలు!
### -బుదరాయవలసలో రాజకీయ భూకంపనలు
### -ఒడ్డు దాటేక తెప్ప తగలేసారంటున్న బాధిత నేతలు.!

**మెరకముడిదాం, జనవరి 15, మేజర్‌న్యూస్**

చెరపుకురా! చెడేవు! అన్న సామెతకు దగ్గరగా మండల తెలుగుదేశం రాజకీయాలు ఉన్నాయి. మంద ఎక్కువైతే మజ్జిగ పలచన అవుతోం దని గ్రహించిన మండలంలో కొం దరు నాయకులు, కొంత నేత లును కావాలనే బయటకు పంపిం చేందుకు అధిష్ఠానం వద్ద పొమ్మని చెప్పలేక పొగపెడుతున్నట్లు సమాచారం. ఈ కారణంగానే అధికార పార్టీలో ఆరు నెలలు గడవకముందే గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి. గ్రూపు రాజకీయాలతో మండల టీడీపీ గబ్బు కంపు కొడుతోందన్న విమర్శలు సొంత పార్టీ వారి నుండే వినిపిస్తున్నాయి. తప్పులు మిగతా 2లో

## 'జంప్డ్ డిపాజిట్ స్కామ్'తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగం క్రైం, జనవరి 15, మేజర్ న్యూస్:**



సైబరు నేరగాళ్ళు టెక్నాలజీని వినియోగించి, కొత్త తరహా స్కాములకు పాల్పడుతున్నారని, అటువంటి నేరగాళ్ళ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ బుధవారం పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో 'జంప్డ్ డిపాజిట్ స్కామ్' పేరుతో కొత్త తరహా మోసం వెలుగులోకి వచ్చిందన్నారు. ఈ స్కాముతో ప్రజలు తమ బ్యాంకు ఖాతాల్లోని నగదును కోల్పోయే అవకాశం ఉందన్నారు. సైబరు నేరగాళ్ళ జంప్డ్ డిపాజిట్ స్కామ్‌తో యూ.పి.ఐ. వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్నారన్నారు. బాధితులను ఆకర్షించేందుకు..నేరగాళ్ళు బ్యాంకు ఖాతాల్లో రూ.5000/- లేదా అంతకంటే తక్కువ మొత్తాన్ని జమ చేస్తారని, ఖాతాలో డబ్బు జమ అయినట్లుగా ఒక నోటిఫికేషను మిగతా 2లో

## గోదారోళ్ల ఆతిథ్యం..!

### అల్లుడికి 175 వంటకాల వడ్డింపు!



**విజయనగరం టౌన్, జనవరి 15, మేజర్‌న్యూస్:**

గోదారోళ్ళు ఎక్కడున్నా గోదారోళ్ళే. వాళ్ళు ఏమి చేసినా వెరైటీగానే ఉంటుంది. వాళ్ళ ఏ విషయంలోనూ రాజీపడరు. ఆతిథ్యంలో గోదారోళ్లకు మించిన వారు లేరు. వాళ్లు ఏ ప్రాంతంలో నివసిస్తున్న గోదారోళ్ల ఆతిథ్యం మానరు. ఇదే విషయాన్ని మరోసారి రుజువు చేస్తూ విజయనగరంలో నివాసం ఉంటున్న ఆ గోదారోళ్ళు పండగకి ఇంటికి వచ్చిన అల్లుడికి ఏకంగా 175 వంటకాలతో మిగతా 2లో

## తారు రోడ్డు, వంతెన నిర్మించాలంటూ గిరిజనుల పాదయాత్ర



**అరకులోయ, జనవరి 15, మేజర్ న్యూస్:**

తరతరాలుగా కాలినడకతో నరకం అనుభవిస్తున్న గిరిజనులు తమ కష్టాలను గట్టెక్కించి పరిష్కార మార్గం చూపాలని కోరుతూ బుధవారం పాదయాత్ర నిర్వహించారు. అరకులోయ, డుంబ్రిగుడ మండలాలకు చెందిన వందలాదిమంది గిరిజనులు గిర్లిగుడ గ్రామం నుచి పరశీల గ్రామం వరకు తారు రోడ్డు, వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర చేపట్టారు. సుమారు నాలుగు కిలోమీటర్ల మేరకు తారు రోడ్డు నిర్మించడంతో పాటు మార్గమధ్యలో వంతెన నిర్మించాలని మైళ్ళ కొలది పాదయాత్ర చేపట్టి నినాదాలు చేశారు. ఈ గ్రామాల్లో నూతనంగా తారు రోడ్డు వంతెన నిర్మిస్తే మూడు మండలాలకు చెందిన వందలాది గ్రామాల గిరిజనులకు రవాణా సదుపాయం కలుగుతుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, దేవరాపల్లి క్లస్టర్ పీసా కమిటీ కార్యదర్శి స్వాబి పొత్తి విలేకరులకు తెలిపారు. సరైన రహదారి సౌకర్యం లేక వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ పలసాయాలు విక్రయించడానికి, వైద్య సదుపాయాల కోసం ఆసుపత్రులను ఆశ్రయించడానికి, వివిధ పనుల కోసం మండల కేంద్రాలకు వెళ్లేందుకు నానా రకాల అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే తారు రోడ్డు వంతెన నిర్మించాలని కిండంగి.రామారావు,స్వాబి.పొత్తి పాలకులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం, సిపిఎం, పీసా కమిటీ నాయకులు కృష్ణ,బలరాం, గోవర్ధన్, బాలరాజు, హరి, డొంబుర్ధర్, రఘునాథ్, భగవాన్, ప్రసాదరావు, రాజు, జానీబాబు, కిల్లో హరి, ఉప్ప, భాను, భాగ్య, ఫుల్ మొత్తి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం.ఇ.జి.పితో ఉపాధి అవకాశాలు

### పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, జనవరి 15, మేజర్‌న్యూస్**

ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం (పి.ఎం.ఇ.జి.పి)తో స్వయం ఉపాధి అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.ఎం.ఇ.జి.పిలో వివిధ రంగాల్లో స్వయం ఉపాధి కలాపాలకు రుణాలు అందిస్తుందని ఆయన చెప్పారు. తయారీ రంగ కార్యకలాపాలకు రూ.50 లక్షలు, సేవా రంగ విభాగానికి రూ.20 లక్షల వరకు బ్యాంకు రుణం లభిస్తుందని ఆయన చెప్పారు. మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 35 శాతం వరకు ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందని, లబ్దిదారుని మిగతా 2లో

## కందుల పదం పొలిమేరలో సిరిమాను చెట్టు గుర్తింపు

### గుజ్జుమాను కూడా అక్కడే ఎంపిక -పలుచోట్ల అన్వేషణ అనంతరం సిరిమాను చెట్టు ఎంపిక -సిరిమానుకు తాడి కర్ర ను ఉపయోగించడం ఆనవాయితీ



**మక్కువ, జనవరి 15, మేజర్‌న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం గిరిజన జాతరగా గుర్తించి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర ఈనెల 27 , 28, 29 వ తేదీల్లో జరగనున్న జరగనుంది. జాతరలో ప్రధాన ఘట్టమైన 28వ తేదీ మంగళవారం నాడు సిరిమానోత్సవానికి కావలసిన సిరి మాను కర్రను ఇప్పటికే గుర్తించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సిరిమాను కు ఉపయోగించే కర్రను ఆచితూచి ఎంపిక చేశారు. సిరిమాను కర్రను ఎంపిక చేసేందుకు అమ్మవారి కులస్తులైన గిరిజనులతో పాటు , సిరిమాను కర్రను ఎంపిక చేయడంలో అనుభవము కలిగిన వారు గడచిన కొన్ని రోజులుగా శంబర గ్రామ చుట్టుపక్కల గ్రామాల పొలిమేరలో జల్లెడ పట్టారు. ముందుగా మండలంలో పాపయ్య వలస , చెముడు, జిల్లేడు వలస, పసుపు వాని వలస పొలిమేరలో పరిశీలించారు. పాపయ్య వలస పొలిమేరలో తొలిత సిరిమాను కర్ర ను గుర్తించినప్పటికీ , సిరిమాను కర్ర సన్నగా ఉన్నందున తదుపరి కందుల పదం పొలిమేరలో నైదాన భూమయ్య, నైదాన గడ్డయ్య, తీళ్ల శివిన్నాయుడు లకు చెందిన పొలాల్లో సుమారు 50 అడుగుల పొడవు గల సిరిమానుకు ఉపయోగించే మిగతా 2లో



# సంగమేశ్వర జాతరకు పోటెత్తిన జనం



(మొదటి పేజీ తరువాయి)

బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు ఆలయ కమిటీ సభ్యులు జాతరకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో విజయవంతంగా జరిగింది.

### సంగమేశ్వర జాతర గ్రాండ్ సక్సెస్

ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస గ్రామం సమీపంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న సంగమేశ్వర జాతర విజయవంతం అయ్యింది. ఈ సంగమేశ్వర జాతర సంక్రాంతి మొదలుకొని ముక్కనుమ రోజు వరకు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. ఈ జాతరకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా, ఒడిశా రాష్ట్రం నుంచి కూడా అధిక సంఖ్యలో యాత్రికులు రావడంతో జాతర మొత్తం యాత్రికులతో రద్దీ ఏర్పడింది. జాతర లో రద్దీగా లేకుండా, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంది. గతంలో జాతరకు రావాలంటేనే చాలామంది హడలి పోయేవారు. ఆలయ ప్రాంగణం మొ త్తం రద్దీగా మారి ఆకతాయిల బెడద ఎక్కువగా ఉండేది. దీంతో ఈ ఏడాది సిఐ సత్యనారాయణ, ఎస్ ఐ బాలరాజు ప్రత్యేక పర్యవేక్షణ చేసి జాతరను గ్రాండ్ సక్సెస్ చేశారు. ఈ జాతర గ్రాండ్ సక్సెస్ కావడానికి పోలీసుల పాత్ర ఎంతో ఉందని చెప్పవచ్చు. రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా, జాతరలో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎక్కడికక్కడ పోలీసులు భద్రతను అమలు చేశారు. వాస్తవంగా చెప్పాలంటే గతా నికి పూర్తి భిన్నంగా, యాత్రికులను ఆకట్టుకునే విధంగా ఈ జాతర నిర్వహించారు. జాతరలోకి ఎటువంటి వాహనాలు అను మతించలేదు. నిర్దేశించిన పార్కింగ్ స్థలాలకు మాత్రమే వా హనాలను అనుమతించి, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సజా వుగా జరిపించారు. దీనివలన జాతరకు వచ్చే యాత్రి కులు ఆనందంతో గడిపి పోలీసుల తీరును అభినందించారు.

# అవినీతి మత్తులో..



(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణాలను అడ్డుకోవలసిన గ్రామ పంచాయతీ అధికారులు, అది ప్రభుత్వ స్థలమా కాదా అనే అంశాన్ని రెవెన్యూ అధికారులు నిర్ధారిం చాలని అందువల్లే గ్రామ పంచాయతీ ఎటువంటి చర్యలు తీసుకోలేకపోతుందని, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ అధికారులదే అని ఇటు రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోకపోవడంతో సమస్య పక్కదారి పడుతుందనే ఆరోపణలు స్థానిక ప్రజల నుండి వినిపిస్తున్నాయి . బాహాటంగా ప్రభుత్వ స్థలాల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని నిర్మాణాలు జరుగుతూ ఉన్నా , ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి భవనాలు చేపడుతున్న చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమైనట్లు స్పష్టంగా కానవస్తుంది. దీనిపై వివరణ అడిగేందుకు పలుమార్లు ప్రయత్నించినా అధికారులు స్పందించకపోవడం, సమాధానం ఇచ్చేందుకు కాలయాపన చేయడంతో ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించవలసిన అధికారులు సరైన చర్యలు చేపడితే అనధికార, అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు కొంతవరకైనా అరికట్టిన వారవుతారు. ఇప్పటికే నరసన్నపేట పట్టణ పరిధిలోని చెరువులు, పంట కాలువలు, ప్రభుత్వ బీడు భూములు, పోరం పోగు స్థలాలు సంపూర్ణంగా అన్యాక్రాంతం అయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు అధికారులు వీటిపై దృష్టి సారించి ప్రభుత్వ ఆస్తులను సంరక్షించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కందుల పదం పొలిమేరలో సిరిమాను చెట్టు గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

తాడి కర్రను గుర్తించారు. పూర్వాచారం నుండి శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో సిరిమానోత్సవానికి ఉపయోగించే సిరిమాను కు తాడికర్రనే ఉపయోగించడం వాజీబు. ఈ ఆనవాయితీ ప్రకారం ఎంత సుదూరంలో ఉన్న కొండ కోనల్లోనైనా జాతరలు ఉపయోగించే సిరిమాను సిరిమానుకు ఉపయోగించే పవిత్రమైన తాడి కర్రను అన్వేషించి తీసుకురావడం జరుగుతుంది. గతంలో అనేకమార్లు నంద సమీపంలో గల కొండపై సిరిమాను గుర్తించి అతి ప్రయాసాలకు ఓర్చి తీసుకువచ్చిన సందర్భాలు లేకపోలేదు. ఇలా గుర్తించిన సిరిమాను కర్రను గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామస్తులు కూడా తమ పశువుల ఏర్లలతో సిరిమాను కర్ర గుర్తించే ప్రదేశానికి వెళ్లి యాత్ర స్థలానికి ఆదివారము నాడు తీసుకురావడం ఆనవాయితీ. ఈ విధంగా కొంతమంది మొక్కులు కూడా తీర్చుకుంటారు. సిరిమాను కర్రను కొండదొర కులస్తులు మాత్రమే నరకడం అలనాటి నుండి వస్తున్న ఆనవాయితీ. గతంలో అనేకమార్లు యాత్రా స్థలంలోకి తీసుకువచ్చిన సిరిమాను కర్రను, సిరిమానుకు అణువుగా లేకపోవడంతో అప్పటికప్పుడు మరో కర్ర ను గుర్తించి తీసుకు వచ్చిన సందర్భాలు కూడా లేకపోలేదు. గత ఏడాది కూడా ఇలాగే జరిగింది. ఈ నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది సిరిమాను కర్ర ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ఇలా పవిత్రంగా తీసుకొచ్చిన సిరిమాను కర్రను 27వ తేదీ సోమవారం నాడు గ్రామానికి చెందిన వడ్రంగులు సిరిమానుగా తయారు చేసి యాత్ర స్థలంలో 28వ తేదీ మంగళవారం నాడు సిరిమానోత్సవానికి ఉపయోగించేందుకు సిద్ధం చేస్తారు. ఇలా అడివిలో పుట్టిన తాడి కర్ర ఉత్తరాంధ్రలో ప్రత్యేక గాంచిన శంబర శ్రీపోలమాంబ అమ్మవారి జాతరలో సిరిమానుగా మలచి మంగళవారం నాడు సిరిమానోత్సవానికి ఉపయోగించడంతో భక్తజనులను పరవశింప చేస్తుంది.

## సింహాచలేశుని మకర వేట లో పాల్గొన్న గంటా

(మొదటి పేజీ తరువాయి)

చేసిన చిన్నారుల నాట్య ప్రదర్శన చూడడానికి వచ్చిన ఆయన అక్కడి నాసి రకం ఏర్పాట్లను చూసి విస్తుపోయారు. 8 మంది ఒకేసారి నాట్యం చేసే సమయంలో స్టేజ్ ఊగిపోతూ, ఒకదశలో కూలిపోతుందా అనే ఆందోళన కలిగించింది. ఆ సమయంలో స్టేజ్ ఐరన్ పోల్స్ కు నట్లు బిగించడం చూసి ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్త పరిచారు. చవకబారు స్టేజ్ ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాల పేరిట నాట్యం చేయించడం సరి కాదని అక్కడే ఉన్న ఏఈఓ ఆనంద్ కుమార్ పై అసహనం వ్యక్తం చేశారు. స్టేజ్ కూలిపోతే ఎవరు బాధ్యులని నిలదీశారు. దీంతో అప్పటివరకూ అక్కడే ఉన్న ఇంజనీరింగ్ సిబ్బంది ఈ తంతు చూసి జారుకోవడంతో స్టేజ్ విషయమై ఇంజనీరింగ్ విభాగం వివరణ తీసుకుని తనకు తెలియజేయాలని ఏఈఓ ఆనంద్ కుమార్ ను ఆదేశించారు.

## వర్గ రాజకీయాలతో టీడీపీ కకావికలం..!

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తి చూపే వారిని ఎలా ఇబ్బందులకు గురిచేయాలనే ఆలోచన తప్ప పార్టీలో అంతర్గతంగా ఏమి జరుతోందని ఆలోచనే అధిస్టానమునకు లేదని సొంత పార్టీ కేడరు నుంచే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ విధానాలు నచ్చకే శాసనసభ ఎన్నికల తరువాత ఒకే పంచాయితీ నుండి ఇద్దరు నాయకులు టిడిపి నుంచి నిష్క్రమించగా, మొన్నటికి మొన్న ఇప్పలవలసకు చెందిన టిడిపి నాయకుడు ఎదురు తిరిగాడు. ఈ నేపథ్యం లో రెండు రోజుల కిందట అధినాయకత్వం వద్ద ఆ నాయికునితో పెద్ద పంచాయితీనే జరిగింది. ఇలా అయితే తన దారి తను చూసుకుంటానని హెచ్చరించినట్లు బోగట్టా! ఆయన్ను ప్రస్తుతానికి సముదాయించారని భోగట్టా ! ఇదే దారిలో మరో ఆరు పంచాయితీల్లో నాయకులు ఉన్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. ఈ గ్రూపు రాజకీయాలకు అధిష్టానం కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని బహిరంగ విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన ఆ పంచాయితీ నాయకుడు ఒకరు ఈ గ్రూపు రాజకీయాలకు బలైపోయినట్లు సమాచారం. గ్రూపు రాజకీయాలతో అర్ధాంతరంగా మధ్యలోనే ఆ పనులు ఆగిపోవడం తో ఆ నాయికుడు అసమ్మతి గళం ఎత్తుకున్నాడు. ఆ విషయము ఆనోటా! ఈ నోటా! తెలుసుకొన్న అధిష్టానం రెండు మూడు రోజుల్లో ఆ నాయుకునితో పంచాయితీ పెట్టేందుకు సిద్ధమైనట్లు సమాచారం. శాసనసభ ఎన్నికల ముందు కొన ఊపిరితోతో కొట్టుమిట్టాడుతున్న బుదరాయవలస పంచాయితీకి పెద్దదిక్కుగా ఆ నాయకుడు రాజకీయంలోకి వచ్చి గడచిన శాసనసభ ఎన్నికల్లో ఆ గ్రామం నుంచి ఓట్ల శాతాన్ని రాబట్టుటలో క్రియాశీలకంగా వ్యవహరించాడని ఆ గ్రామ పంచాయితీ టిడిపి కేడరు చెబుతోంది. అయితే అలాంటి నాయకునికి ఇప్పుడు సొంత పార్టీ నాయకుల నుండి ఎదురు దెబ్బలు తగిలిన నేపథ్యంలో అర్ధాంతరంగా మధ్యలో ఉపాధి పనులు ఆగిపోవడంతో నిరాశ నిస్పృహలతో రెండు నెలలుగా రాజకీయాలకు స్వస్తి చెప్పి ఇంట్లోనే కూర్చున్నాడు. ఈ కోవలో మరో ఆరు పంచాయితీలు ఉన్నట్లు తాజా సమాచారం. ఈ విషయాలన్ని ఆలస్యం గా తెలుసుకున్న అధిష్టానం ఒక్క బుదారాయ వలస నాయికులుకు మాత్రమే కబురుచేసేందుకు సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. ఇదే జాబితాలో మండలంలో మరో ఆరు పంచాయితీలు ఉండడం గమనార్హం. అధిష్టానం కు మాత్రం పోయినోళ్ళు చెడ్డవారు, ఉన్నోళ్ళు మంచి వారన్న ధోరణిలో వ్యవహరిస్తోందని రాజకీయ ప్రచారం జరుగుతోంది. ఈ విషయాలన్ని కళ్లకు కట్టినట్లు కనబడినా, అధిష్టానం మాత్రం చూసి చూడనట్లు,ఆంటీ అంటన్నట్లు, ముట్టీ ముట్టనట్లు వ్యవహా రించడం లో ఆంతర్యం ఏమిటోనని విమర్శలు గుప్పుమంటున్నాయి.

## 'జంప్డ్ డిపాజిట్ స్కామ్'తో

(మొదటి పేజీ తరువాయి)

ఎస్.ఎం.ఎస్. రూపంలో పంపుతారన్నారు. ఆ సమయంలో బాధితుడు బ్యాలెన్సు చెక్ చేయడానికి యూపిఐ ఓపెన్ చేసి, పిన్ నంబరు ఎంటర్ చేస్తే, నేరగాడికి యాక్సెస్ లభిస్తుందని, దీంతో ఖాతాల్లోని ఉన్న మొత్తం నగదు మాయమవుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ప్రజలు ఈ తరహా సైబరు నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఎవరైనా సైబరు మోసానికి గురైతే.. మొదటి గంట (గోల్డెన్ అవర్) లోనే సైబరు క్రైం పోర్టల్ లేదా 1930కు ఫిర్యాదు చేయాలని ప్రజలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

## పి.ఎం.ఇ.జి.పితో ఉపాధి అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

వాటా 5 నుండి 10 శాతం ఉంటుందని ఆయన అన్నారు. నూతన మైక్రో యూనిట్లకు మాత్రమే ఆర్థిక సహాయం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పి.ఎం.ఇ.జి.పి, ఆర్.ఇ.జి.పి, ముద్ర పథకంలో భాగంగా రెండవ దశ రుణంలో తయారీ రంగానికి రూ.1 కోటి వరకు బ్యాంకు రుణం, సేవా రంగ కార్యకలాపాలకు రూ.25 లక్షలు లభిస్తుందని తెలిపారు. ప్రాజెక్ట్ వ్యయంలో 15 శాతం వరకు ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందని ఆయన చెప్పారు. 18 సంవత్సరాలకు పైగా వయస్సు కలిగి ఉన్న వ్యక్తులు అర్హులని తెలిపారు. వ్యక్తిగత ఆదాయ పరిమితి లేదని, రూ.10 లక్షలు పైబడిన తయారీ రంగ పరిశ్రమలకు, రూ. 5 లక్షలు పైబడిన సేవా రంగ పరిశ్రమలకు కనీస విద్యార్హత 8 వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని ఆయన చెప్పారు. నూతనంగా ప్రారంభించే పరిశ్రమలకు మాత్రమే ఈ సబ్సిడి పథకము వర్తిస్తుందని ఆయన తెలిపారు. వివరాలకు దరఖాస్తులు ఆన్లైన్ లో సమర్పించాలని ఆయన వివరించారు. వివిధ వ్యాపార ఆలోచనలకు ప్రతి ఆదివారం ప్రత్యక్ష వెబినార్‌లో పాల్గొనవచ్చని, అందుకు లో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## గోదారోళ్ల ఆతిథ్యం..!

(మొదటి పేజీ తరువాయి)

ఆతిథ్యం ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తోట వెంకటేశ్వరరావు ఉమా దంపతులది పశ్చిమగోదావరి జిల్లా భీమవరం. వెంకటేశ్వరరావు ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఉద్యోగరీత్యా వెంకటేశ్వరరావు దంపతులు విజయనగరంలోని చిన తాడివాడలో నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె తోట ధరణి ని ఏడాది క్రితం ఏలూరు జిల్లా తణుకు కు చెందిన చిలకలపూడి సంతోష్ పృధ్వికిచ్చి వివాహం చేశారు. ఆ కొత్త దంపతులకి ఈ ఏడాది సంక్రాంతి తొలి పండుగ కావడంతో చిలకలపూడి కుటుంబీకులను తోట కుటుంబీకులు పండగకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిన్నతాడేవాడ వచ్చిన అల్లునికి గోదారోళ్ల ఆతిథ్యం లభించింది. తమ సంప్రదాయం ప్రకారము తోట వెంకటేశ్వర్లు దంపతులు కొత్త అల్లుడికి 175 రకాల వంటలతో వడ్డన చేశారు. చిలకలపూడి సంతోష్ పృధ్వి ఒక ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. గోదారోళ్ల ఆతిథ్యం చూసి వచ్చిన వారంతా ముక్కున వేలేసుకున్నారు. 175 రకాల వంటకాలను చూసి అబ్బురపడ్డారు. వంటకాల రుచులతో విందారగించిన అతిథులంతా ఆహా ఏమి రుచి అని అనుకోకుండా ఉండలేకపోయారు. గోదారోళ్ళు ఎక్కడున్నా గోదారోళ్ళే నని అనలేకుండా ఉండలేకపోయారు. ఎంతైనా గోదారోళ్ళు గోదారోళ్లే!

## సంక్రాంతికి ప్రత్యేక ఆకర్షణ రంగవల్లులే



బొబ్బిలి, జనవరి 15, మేజర్‌న్యూస్

పండుగలలో ప్రత్యేకించి సంక్రాంతికి ఆకర్షణగా నిలిచేవి రంగవల్లులేనని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు అన్నారు. సంక్రాంతి రోజున పాత బొబ్బిలి నాయుడు వీధి యువత ఆధ్వర్యంలో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్ నాయుడు పర్యవేక్షణలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిగా హాజరైన జ సి రాజు మాట్లాడుతూ హిందూ సంస్కృతిలో ముగ్గులు కు అధిక ప్రాధాన్యత ఉందన్నారు.ముగ్గులతో వాకిళ్లను అందంగా అలంకరిస్తే ఇంటికి శ్రేయస్సు కలిగిస్తున్నారు. చెడును అరికట్టి మంచి చేకూరాలనే ఉద్దేశంతో పూర్వకాలంలో బియ్యం పిండితో ముగ్గులు వేసేవారన్నారు. భారతీయ సంస్కృతిలో ప్రాధాన్యత సంతరించుకున్న ముగ్గులు భోగి రోజు వేసే ముగ్గులు కష్టమైన ఇష్టంగా బాలికలు, మహిళలు వేస్తారన్నారు. ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ముగ్గుల పోటీలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. పండుగలు ఐక్యతను చాటిచెప్తూ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అంది స్తామన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలు పొందిన వారికి ప్రథమ ,ద్వితీయ, తృతీయ, మరియు బాలికలకు కన్సోలేషన్ బహుమతులను జె సి రాజు, రమేష్ నాయుడు, గ్రామ పెద్దలు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో చోడిగుంజి రవి, కౌన్సెల్లర్ రాములు,ఏ సన్యాసి రావు, అర్ మురళి, నాగు, ధనుంజయ ,అజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు

లక్కవరపుకోట, జనవరి 15, మేజర్‌న్యూస్

మండలంలో మకర సంక్రాంతి సంబరాలు వైభవంగా సోమవారం బోగీ



సంబరాలతో ప్రారంభమయి కనుమ పండుగ తో సందడిగా ముగిసాయి మూడురోజులు జరిగిన ఈ పండగలో ఎక్కడెక్కడో స్థిరపడిన కుటుంబసభ్యులు సొంత ఊళ్ళకి తరలి వచ్చి తన అన్నవారందరితో కలిసి పండగను సంతోషంగా జరుపుకున్నారు మరణించిన కుటుంబసబ్యులకు సంప్రదయం ప్రకారం పొత్తర్లు సమర్పించి పూజలు నిర్వహించారు కొత్త బట్టలు ధరించి ఇళ్ల ముందు రంగుల హరివిల్లులు తో మామిడి తోరణాలతో ఇంటి వాతావనాన్ని ఆహ్లాదకరంగా అలంకరించి పెద్దలు పిల్లలు వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేస్తూ పిండి వంటలతో విందు బోజనాలు ఆరగించి మల్లి వచ్చే సంక్రాంతికి సరిపడా జ్ఞాపకాలను మదిలో నింపుకున్నారు బంధువులను సొంత ఊర్లను వదిలి వెళ్లాలని లేకున్నా బరువెక్కిన హృదయాలకు సర్ది చెప్పి తిరిగి తమ జీవన ప్రయాణ యాత్రాలను మొదలు పెట్టారు ఎన్నో ప్రయాసలకు ఓర్చి మూడు రోజుల పండగకు వచ్చిన వారు మల్లి అంతే ప్రయాసతో తిరుగు ప్రయానానికి సిద్ధం అయిపోయారు ఈ మూడు రోజులు ఏడాదికి ఒక్కసారి నిండుకునే సందడి పోయి మెల్లమెల్లగా నిశ్శబ్దం అన్ని ఇళ్లల్లో ఆవహించి ఊర్లన్నీ మూగపోయాయి ఎది ఎలా వున్నా మండలములో ప్రశాంత వాతావరణం లో ప్రజలు పండగను జరుపుకోవడం పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు కొట్యాడ లో ముగ్గులు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమం లో న్యాయనిర్ణేతగా గుమ్మడి శ్రీనివాసరావు వ్యవహరించారు.

# పార్వేటి ఉత్సవంలో శ్రీనివాసుడు..

## సంత తోటలో యాత్ర మహోత్సవం..



నరసన్నపేట, జనవరి 15, మేజర్‌న్యూస్:

నరసన్నపేట సంతపేట ప్రాంగణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి పార్వేటి ఉత్సవ యాత్ర మహోత్సవం ఘనంగా జరుగుతుంది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు..

## బాడంగి పాత విమానాశ్రయం రన్‌వే పై.. ఉత్సాహంగా... ఉల్లాసంగా...



బాడంగి, జనవరి 15, మేజర్‌న్యూస్

మండల కేంద్రము కు కూతవేటు దూరములో ఉన్న పాత విమానాశ్రయం రన్వేపై బుధవారం కనుము పండగ సందర్భంగా యువతి యువకులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు ఇక్కడకు మండలంలో గల బాడంగి, భీమవరం, ముగడ, పిన్నవలస, కోడూరు, రామచంద్రపురం, పూడి వలస, ఆకుల కట్ట, మల్లంపేట, డొంకిని వలస, కామన్న వలస, గజరాయిని వలస, తదితర గ్రామాలకు చెందిన అత్యధిక యువతి యువకులు సుమారుగా మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 7:00 దాటినంతవరకు ఆ ప్రాంతంలో ఆనందంగా గడిపారు ప్రతి ఏడాది ఈ విధంగా కనుమ రోజు నూతన వస్త్రాలు ధరించి వాళ్లంతా బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సరదాగా గడపడం ఆనవాయితీ ఎటువంటి వివాదాలు జరగకుండా పటిష్ట పోలీస్ భద్రతా కూడా ఉంది అక్కడ అధిక సంఖ్యలో ఐస్ క్రీమ్ బళ్ళు చిరు వ్యాపారులు కూడా విక్రయించడం గమనార్హం.

# తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

## తప్పిన ప్రాణం నష్టం



మక్కువ, జనవరి 15, మేజర్‌న్యూస్

పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, శంబర గ్రామంలో ఘోర ప్రమాదం తృటిలో తప్పింది. దీనికి సంబంధించి బాధితులు, స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా గజపతి నగరానికి చెందిన బుడ్డేపు తిరుపతిరావు కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం శంబర శ్రీ పొలమాంబ అమ్మవారిని దర్శించుకునేందుకు శంబర వచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న తిరుగు ప్రయాణంలో శ్రీ పోలమాంబ అమ్మవారి వనము గుడి సమీపంలో వారు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదాన్ని గురైంది. అమ్మవారిని దర్శించుకొని సాలూరు వైపు వెళ్తున్న వీరి కారు (ఏపీ 31 ఎస్ జెడ్0940) ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారితోపాటు కుక్కల్ని తప్పించిపోయి ఎడమ వైపు ఉన్న బైక్ ను గుద్దుకొని స్తంభానికి ఢీకొంది. ఈ సమయంలో కార్లో కుటుంబ సభ్యులు నలుగున్నప్పటికీ ఎవరికి ఏ విధమైన ప్రాణాపాయం సంభవించలేదు. ఈ ప్రమాదంలో కారు ఎదురుగా ఉన్న విద్యుత్ స్తుంభాన్ని ఢీకొనడంతో విద్యుత్ విరిగిపోయింది. బైక్ కూడా తీవ్రంగా నష్టం జరిగింది.

# ఆకట్టుకున్న నాటక ప్రదర్శనలు

## రంగవల్లుల పోటీల్లోనూ ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు



పూసపాటిరేగ, జనవరి 15, మేజర్‌న్యూస్

సంక్రాంతి అంటే పల్లె శోభకు సంబరాలు చేసుకునేందుకు చిరునామా ఆ పంచాయితీ. ఆట పాటలు, నాటక ప్రదర్శనలు, రంగవల్లులు,కోలాటాలతో పల్లె వాతావరణం ఉట్టి పడేవిధంగా ఆకర్షణగా నిలిచాయి.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తరాంధ్ర కళాకారులచే త్రి రత్న నాటక ప్రదర్శనలు మంగళవారం నిర్వహించారు. ఈ నాటక ప్రదర్శనాలలో గయోపాఖ్యానం,సత్య హరిచంద్ర,శ్రీ రామాంజనేయ యుద్ధం లోని పలు సన్నివేశాలు రక్తి కట్టించారు. నంది అవార్డుల నాటక కళాకారులకు సర్పంచ్ కుమార్ అధ్యక్షుడు విక్రం జగన్నాథం, మాజీ సర్పంచ్ పిన్నింటి వెంకటరమణ, పిన్నింటి శ్రీనివాసరావు, ప్రసాద్ రావు, యడ్ల రామకృష్ణ లతో కలిసి ఘనంగా సత్కరించారు. అదే విధంగా రంగవల్లులు పోటీలలో అత్యధిక మహిళలు పాల్గొని తెలుగుదనం ఉట్టి పడేవిధంగా భిన్నమైన రంగవల్లులు ఆకర్షణగా నిలిచాయి. సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా కోలాట ప్రదర్శనలు చూపరులను ముద్దులని చేశాయి.వాలీబాల్ పోటీలు కూడా హెూరాహెూరీ గా సాగాయి. పోటీలలో గెలుపొందిన వారికి సర్పంచు కుమార్ గ్రామ పెద్దలు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.

## పేదలకు బట్టలు పంపిణీ చేసిన వీఆర్వో సువ్వాడ



తెర్లాం, జనవరి 15, మేజర్‌న్యూస్

మండల పరిధిలోని కాలం రాజు పేట గ్రామంలో వీఆర్వో సువ్వాడ నర్సున్నాయుడు నిరుపేదలకు బట్టలు పంపిణి చేశారు. బుధవారం తన సోదరుడు స్వర్గీయ దుర్గాప్రసాద్ జ్ఞాపకార్థం ప్రతీ ఏటా ఇలా నిరుపేదలకు బట్టలు పంపిణి చేస్తూ తమ్ముడు ఆత్మ శాంతి కోసం పంపిణీ చేపట్టడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం పంపిణీ చేపట్టారు. గతంలో అతని పేరుమీద రంగప్ప వలస లో చెరువు గట్టు పైన కొబ్బరి మొక్కలు నాటారు. ఇలా తమ్ముని పేరిట వస్త్రదానం చేపట్టి అందరిచేత ఔరా..అనిపించుకున్నారు. ఇలా ప్రతీ ఏటా అనేక సేవాకార్యక్రమాలు చేస్తూ అందరిచేత మన్ననలు పోందాలని ఆకాంక్షించదాం.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మెట్లు పూజ



సరుబుజ్జిలి, జనవరి 15, మేజర్‌న్యూస్

సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మకర సంక్రాంతి సందర్భంగా మంగళవారం మెట్లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితులు ఆరవెల్లి భాస్కర శర్మ, ఆలయ అర్చకులు మురపాక రాంబాబు శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయం ముందు ఉన్న 18 మెట్లు ప్రత్యేక అలంకరణ చేసి, మంగళ హారతులు నిర్వహించారు. ముందుగా అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు, విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు భక్తులు నిర్వహించారు. ప్రతి ఏడాది మకర సంక్రాంతి సందర్భంగా శబరిమలలో జ్యోతి దర్శనం అనంతరం ఇక్కడ దేవాలయంలో మెట్లు వద్ద జ్యోతిని వెలిగిస్తారు. ఈ ఏడాది కూడా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 18 మెట్లకు జ్యోతులు వెలిగించి, జ్యోతి దర్శనానికి భక్తులు నమస్కరించారు. అనంతరం శ్రీ మారుతీ భజన బృందం ఆధ్వర్యంలో భజనలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొదలవలస మల్లి మాస్టర్, సనపల నర్సింగరావు, కిల్లి శ్యామలరావు, పూజారి కృష్ణారావు, కిల్లి రాజు, సీపాన రమణ, పూజారి రాజేశ్వరరావు, సింగూరు రాము, మొదలవలస ఆంజనేయులు, బిర్లంగి శివన, కిల్లి రామారావు పాల్గొన్నారు.

## 'గతంలో ఇంకా జీవిస్తావెందుకు'.. కవితా పోటీల్లో రమణబాబుకు ప్రథమ స్థానం



నరసన్నపేట, జనవరి 15, మేజర్‌న్యూస్

రెండు తెలుగు రాష్ట్రాలలో కవితాపోటీలతో ప్రభంజనం సృష్టిస్తున్న ప్రముఖ సాహితీ సామాజిక సేవా సంస్థ కవితారల వేదిక ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా "గతంలో ఇంకా జీవిస్తావెందుకు" అనే అంశంపై వాట్సాప్ మరియు ఫేస్బుక్ సమూహాలలో దేశవ్యాప్తంగా అంతర్జాలంలో నిర్వహించిన కవితాపోటీలో అనేకమంది పాల్గొనగా అందులో నరసన్నపేట పట్టణానికి చెందిన ఉదంద్రావు రమణబాబు విజేతగా నిలిచినందుకు అభినందిస్తూ కవితారల వేదిక అధ్యక్షులు ఎస్.కే.నజీర్ సమూహ నిర్వాహకురాలు సిద్దాబత్తిని రమాదేవి రమణబాబును అభినందిస్తూ ప్రశంసాపత్రం అందజేసారు సమూహ సభ్యులందరూ అభినందనలు తెలిపారు. నరసన్నపేట పట్టణంలో గాంధీనగర్ రెండవ వీధిలో నివాసముంటున్న రమణ బాబును స్థానికులు అభినందించారు.